


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 10 మే 2024 8 పేజీలు





## అధికార పార్టీకి
# అగ్ని పరీక్ష



- కరీంనగర్‌లో కాంగ్రెస్‌కు భంగపాటు తప్పదా...
- ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రజల్లో వ్యతిరేకత
- క్యాడర్‌లో సమన్వయ లోపం...ఎవరికీ వారే ప్రచారం
- ఎన్నికల సమయంలో మాత్రమే కనబడే కాంగ్రెస్ అభ్యర్థి
- టికెట్ ఆలస్యంగా ప్రకటించడంతో ప్రచారంలో వెనకబాటు
- ప్రజలకు అంతగా తెలియని కాంగ్రెస్ అభ్యర్థి
- గట్టి పోటీ ఇస్తున్న బీజేపి, బీఆర్ఎస్ పార్టీలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అధికార కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంటు ఎన్నికల్లో గెలవడం ఒక అగ్ని పరీక్ష లాంటిది. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో గెలుపు అంత సులువు కాదు. ప్రస్తుత లోకసభ పరిధిలో గెలిచిన ఎమ్మెల్యేలందరూ మొదటిసారి గెలిచిన వారు కావడం... గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభావం పెద్దగా చూపకపోవడంతో ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఒక సవాల్ గా మారింది. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని తానే ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినా వెలిచాల రాజేందర్ కేవలం ఎన్నికల సమయంలో తప్ప మామూలు సమయంలో జనంలో కనిపించక పోవడంతో ప్రజలకు అభ్యర్థి ఎవరనిది స్పష్టత లేకుండా పోయింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తనే అభ్యర్థిలా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నాడు .

2 లో

## వికసిత భారత్ కాలేదు కానీ..
# విఫల భారత్ అయ్యింది



- 150 హామీలిచ్చి ఒక్కటి కూడా చేయని వ్యక్తి మోడీ
- బండి సంజయ్‌తో పైసా పని కాలేదు
- ఈ ప్రభుత్వం ఉంటాదా ఉడుతద అర్థం కావట్లేదు
- కాంగ్రెస్ పార్టీ అర చేతిలో వైకుంఠం చూపించింది
- కరీంనగర్ రోడ్ షోలో మాజీ సిఎం కేసీఆర్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోడీ వలన దేశం వికసిత భారత్ కలేదు కానీ ..విఫల భారత్ అయ్యింది... 150 హామీలిచ్చి ఒక్కటి కూడా చేయని వ్యక్తి మోడీ అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. కరీంనగర్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా కేసిఆర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ అచ్చేదిన్ అని చెప్పి ధరలు పెంచడం తప్ప అచ్చేధిన్ రాలేదు...నల్లధనం తెచ్చి ఇస్త అన్నాడు.. ఎడ పోయింది..బండి సంజయ్ తెచ్చి ఇచ్చాడా..అని ప్రజలను ప్రశ్నించారు. పుల్వమ...పాకిస్థాన్ పేరు చెప్పి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి పదేళ్లు పూర్తి చేసుకున్నారు. మేధావులు ఆలోచించాలి...ఎమోషనల్ (మిగతా 2లో)

## వెంట వెంటనే ధాన్యాన్ని
# మిల్లులకు తరలించాలి

- టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- రైతులకు డబ్బులు ఎప్పటికప్పుడు చెల్లించాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రా ల్లో వెంట వెంటనే ధాన్యాన్ని తూకం వేసి (మిగతా 2లో)



# అధికార పార్టీకి అగ్ని పరీక్షా...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజలకు అంతగా తెలియకపోవడం కేవలం ఎన్నికల సమయంలోనే కనబడడం ఒక విధంగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం. మరోవైపు కాంగ్రెస్ నుండి టికెట్ ఆశించిన సీనియర్ నాయకుడు ,మాజీ ఏంఎల్ఏ అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి టికెట్ వస్తుందని ప్రచారం జరగడం...కానీ నామినేషన్ల చివరి సమయంలో వెలిచాలా రాజేందర్ కు టికెట్ ప్రకటించడం ఒకింత పార్టీ వర్గాల్లో ఆశ్చర్యానికి గురి చేసింది. పార్టీలో క్రియాశీలకంగా లేని రాజేందర్ ను అభ్యర్థిగా ప్రకటించడంతో పార్టీ ప్రచారంలో చాలా వెనుకబడింది. అభ్యర్థి ప్రజలకు తెలిసే అంత సమయం లేకపోవడంతో కేవలం కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించడంతో ప్రజల్లో స్పందన కరువైతుంది. దీనికి తోడు సిట్టింగ్ ఎంపీ బిజెపి అభ్యర్థి అయిన బండి సంజయ్ కుమార్ ఇప్పటికే ప్రచారంలో ముందుకెళ్తూ గట్టి పోటీ ఇస్తున్నారు. మరోవైపు బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ చాలా రోజులుగా ప్రజల్లో ఉంటూ ప్రచారం చేయడంతో ప్రజల్లో వీరు తప్ప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరు అనేది ఇప్పటికీ తెలియక పోవడం కాంగ్రెస్ పార్టీ నష్టం చేకూర్చే అంశం.మరోవైపు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలు విషయంలో జాప్యం చేయడం...అధికారం కోసం తప్పుడు వాగ్దానాలు చేసిందని ప్రజల్లో పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉంది.కరీంనగర్ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయం మీదనే ఆధారపడి వుండే వారికి వేసవి కాలం పంటకు నీరు విడుదల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ చూపక పోవడంతో నీరు లేక చాలా ఎకరాల పంటలు ఎండిపోయాయి.కాళేశ్వరం ప్రాజెక్టు మరమత్తులు చేయకుండా రాజకీయ లబ్ది కోసం నీటిని విడుదల చేయక పోవడంతో రైతులు చాలా అసహనం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీలోని వర్గపోరు ఎక్కడ ఎక్కువగా కనిపిస్తుంది.వెలిచాల రాజేందర్ రావుకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ క్యాడర్ చాలా వరకు పరిచయం లేకపోవడం,వారు అతనిని సంప్రదించడానికి ప్రయత్నించిన సమయం కేటాయించక పోవడం కార్యకర్తల్లో నిరుత్సాహం కలుగుతుంది.కొంత మంది నాయకులు మాత్రమే తెరచాటున మొత్తం వ్యవహారం జరపడం వలన పార్టీలో సమన్వయ లోపం కనిపిస్తుంది.ఇదిలా ఉండగా ఇటీవల ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ వర్షం కారణంగా అర్ధంతరంగా రద్దు అవడం...ముఖ్య నాయకులు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరించడం... వెలిచాల గెలుపుకు ప్రతికులంశంగా మారుతుంది.ఏది ఏమైనా కరీంనగర్ పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు అంత సులభతరం కాదు.

# వికసిత భారత్ కలేదు కానీ ..విఫల భారత్ అయ్యింది

**(మొదటి పేజి తరువాయి)**



బ్లాక్ మెయిల్ తో దేశం నాశనం అయింది..రూపాయి విలువ పతనం అయింది..ఎగుమతులు తగ్గిపోయాయి..ఏ ఒక్క వర్గానికి కూడా మేలు జరగలేదు..డిల్లీలో దీక్ష జరిగితే ప్రాణాలు పొట్టన పెట్టుకున్న వ్యక్తి మోడీ...ప్రజల మధ్యన చీలికలు తెచ్చి ...కార్పొరేట్ల కోసం కోట్ల రూపాయలు అప్పగిస్తున్నారు.డబ్బాల రాళ్ళు వేసి ఊపినట్టు తప్ప చేసిందేమీ లేదనీ అన్నారు.మేధావులు ఆలోచించాలి..ఈ గడ్డ మామూలు గడ్డ కాదు..ఆనాడు రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గడ్డ కరీంనగర్...ఉప ఎన్నిక వస్తె నన్ను గుండెల్లో పెట్టుకున్న గడ్డ కరీంనగర్..ఉద్యమంలో మర్చిపోలేని పాత్ర కరీంనగర్ జిల్లాది అని అన్నారు.ప్రతీ జిల్లాలో నవోదయ పాఠశాల ఇవ్వాలని కోరితే ఒక్కటి కూడా ఇవ్వలేదు..ఒక్క మెడికల్ కళాశాల కూడా ఇవ్వలేదు...ప్రాజెక్టు లకు జాతీయ హెూదా ఇవ్వకుండా..నా మెడ మీద కత్తి పెట్టు మీటర్లకు మోటార్లు పెట్టాలని షరతు విధించరు.. నువ్వు ఏమన్నా చేసుకో నేను మీటర్లు పెట్టను అని చెప్పానని అన్నారు.నలుగురు ఎంపీలు గెలిచి నాలుగు రూపాయల పని చేయలేదు.స్మార్ట్ సిటీ తెచ్చింది వినోద్ కుమార్...కోట్లాది 2 వేల కోట్లతో సుందర నగరాన్ని చేసింది గంగుల కమలాకర్...బండి సంజయ్ తో పైసా పని కాలేదు..ఆయనకు భాష రాదు..మాట్లాడితే అర్థం కానీ పరిస్థితి అని అన్నారు.మేధావి అయిన వినోద్ కుమార్ ను పార్లమెంటు కు పంపాలి..ఇప్పటికే నష్టపోయం..మరోసారి మోసపోవద్దనీ విన్నవించారు.కాంగ్రెస్ పార్టీ అర చేతిలో వైకుంఠం చూపించి నోటికొచ్చిన హామీలతో గద్దెనెక్కరు.. ఒక్కరికీ అయిన తులం బంగారం...మనిషికి 2500 వచ్చాయా..పొన్నం ప్రభాకర్ ఇచ్చాడా...? రైతులకు 2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9కి ఇస్తా అని చెప్పి ఇప్పటికీ రాలేదు..అనేక రకాలుగా మాయ మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేశారని అన్నారు.ఫ్రీ బస్ ఒక్కటి ఇచ్చి సర్కస్ లో కోట్లటలు జరిగినట్లు జరుగుతున్నాయి.రైతుల మళ్ళీ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది..గ్రామాల్లో కి మళ్ళీ బోర్లు వస్తున్నాయి. తొమ్మిదేళ్లు నడిపిన కరెంట్ మాయమైంది..మల్ల కరెంట్ పోతుంది.కాళేశ్వరం లో ఏదో ఉందని చెప్పి రైతుల నోట్లో మట్టి కొట్టారు.సాగు తాగు నీటిని అవస్థలు చూసి నాకు బాధగా ఉందని అన్నారు. కష్టమో నష్టమో ఆనాడు నడిపించం..తడిసిన వడ్లు కూడా కొన్నం..5 ఎకరాలు దాగిన వారికి రైతుబంధు ఇవ్వను అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడు..వాళ్ళు ఏం పాపం చేశారని అన్నారు.ఈ ప్రభుత్వం ఉంటాదా ఉడుతద అర్థం కావట్లేదు..420 హామీలు ఇచ్చారు..అందరిని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు..2500 ప్రతీ మహిళకు ఇస్తున్నాం అని రాహుల్ గాంధీ అబద్దాల మాటలు చెప్పారు..ఒక్కరికీ రూపాయి కూడా రాలేదు..వచ్చే పరిస్థితి కూడా లేదనీ అన్నారు.కరీంనగర్ కు ఎప్పుడు వచ్చిన అద్భుతమైన స్వాగతం పలికారు.నా సర్వే ప్రకారం వినోద్ కుమార్ గెలుపు ఖాయం అయింది..8 శాతంతో ముందు వరుసలో వున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ లు గంగుల కమలాకర్,కౌశిక్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

**(మొదటి పేజి తరువాయి)**

మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్, చెర్లబుత్కూర్, చామనపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడిసిందా.. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్లు కొనుగోలు చేశారు.. ఇంకా ఎన్ని క్వింటాళ్లు రావాల్సి ఉంది. రైతులెంత మంది ఉన్నారు.. అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్ని తరలించేందుకు లారీలు, ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వరి ధాన్యంలో తాలూ తప్ప రాకుండా రైతులు క్లీన్ చేయాలని, నాణ్యమైన ధాన్యం తీసుకువస్తే మంచి మద్దతు ధర వస్తుందని తెలిపారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి సత్వరమే డబ్బులు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డబ్బుల చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. అయా కేంద్రాల నిర్వాహకులు తరుగు పేరిట ధాన్యంలో ఎలాంటి కోత విధించొద్దని, రైతులకు నష్టం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ఎల్లప్పుడు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటామని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 341 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,61, 890 మెట్రిక్ టన్నుల మేరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సత్వరమే డబ్బులను చెల్లిస్తున్నామని తెలిపారు. ఇంకా దాదాపు 60,



70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. వారం రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఆయా కార్యక్రమాల్లో ఇంచార్జి డీఎస్ఓ సురేష్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజినీకాంత్, జిల్లా సహకార అధికారి రామానుజ చార్య, కరీంనగర్ పీఏసీఎస్ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతవాతావరణం లో ఎన్నికలను జరుపుకోవాలి

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ప్రజలకు ఎన్నికలపై అవగాహనా సదస్సు ను పోలీస్ లు నిర్వహించారు ఈ కార్యక్రమం నకు హాజరు అయినా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతు ఎన్నికల సమయంలో రెచ్చగొట్టే మాటాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు అని ఎన్నికలను ప్రశాంతవాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ నర్మల్ పోలింగ్ కేంద్రాలు తనిఖీని ఈ సందర్భంగా ఎస్పీ నిర్వహించడం జరిగింది పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమయెక్క ఓటు ప్రశాంతగా వినియెగించుకోవాలని ఎన్నికల సందర్భంగా ప్రజలు యువకుల రెచ్చగొట్టే మాటలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని తద్వారా భవిష్యత్తులో పోలీస్ వేరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా నిర్ణిత సమయం కన్నా ముందే పోలింగ్ కేంద్రాలు చేరుకొని ఓటు వినియెగించుకొని సహకరించాలని సూచించారు. అనంతరం రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ ,నర్మల్ పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసి సీసీ కెమెరాల ఏర్పాటు,ఎన్నికల సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు అవసరమైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకునేల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిదన్నారు ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు ఎస్.ఐ అశోక్ సిబ్బంది ఉన్నారు.

# నేరాల నిర్మూలన కోసమే "కమ్యూనిటీ కాంటాక్ట్

**- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి**

**- సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



నేరాల నిర్మూలన కోసమే "కమ్యూనిటీ కాంటాక్ట్... ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలనీ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...పోలీసులు ఉన్నది ప్రజల రక్షణకే అని, ప్రజలకు పోలీసులు భద్రత, భరోసా కల్పించ డానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తు లు అనుమానాస్పదంగా కనిపిస్తే, పోలీసులకు లేదా డయల్100 కి సమాచారం అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రజలు తమయెక్క ఓటు ప్రశాంత వాతవరంలో వినియెగించు కోవాలని, ఎన్నికల సందర్భంగా ప్రజలు యువకుల రెచ్చగొట్టే మాటలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరిం చాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో కి గంజాయి మూలాలు రాకుండా చూసుకోవలసిన బాధ్యత గ్రామ ప్రజలాదే అని అలాంటి సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందిం చాలన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరా లను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుం దని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న గోశాలకు 2 టన్నుల వరిగడ్డి వితరణ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి నాంపల్లి గుట్టకింద గల 3వ గోశాలకు గురువారం కరీంనగర్ జిల్లా,పెద్దంపల్లి గ్రామ వాస్తవ్యులు బద్దం రవీందర్ రెడ్డి 2 టన్నుల పశుగ్రాసాన్ని వితరణ చేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు.

# బండి సంజయ్ కు మద్దతు ప్రకటించిన మున్నూరు కాపు రాష్ట్ర సంఘం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోరాట యోధుడు బీజేపీ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మున్నూ రు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షఉలు పొన్నూరు వినోద్ కుమార్, మనికొండ రమేశ్ ప్రకటించారు. కష్టాల్లో ఉన్నవాళ్లకు నిరంతరం అండగా ఉంటూ పిలిస్తే నాయకుడు బండి సంజయ్ అని పేర్కొన్నరు. గురువారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మీడియాతో మాట్లాడారు. తొలుత వెంకటేశ్వర్లు స్పందిస్తూ 'రాష్ట్రంలో 23 శాతం జనాభా మున్నూరు కాపులు అన్ని రంగాల్లో వెనకబడిన ఉన్నారని, రాజకీయంగా కాపులకు ఎప్పుడు అన్యాయమే జరుగుత



ఒదన్నారు. మున్నూరు కాపులుసహా అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకునే నేత సంజయ్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ కి పూర్వ వైభవం రావాలంటే సంజయ్ కి పార్టీ అధిష్టానం తగిన పదవి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పొన్నూరు వినోద్ కుమార్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ....బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బండి సంజయ్ కి తమ సంఘం తరపున పూర్తి మద్దతూ ప్రకటిస్తున్నామన్నారు. బీజేపీ పార్టీని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లిన వ్యక్తి బండి సంజయ్ అని, రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పాత బస్తీ చార్మినార్ భాగ్య లక్ష్మి నుంచి శంఖం పూరించిన అభినవ శివాజీ బండి సంజయ్ ని, జీహెచ్ఎంసీ లో 48 మంది బీజేపీ కార్పొరేటర్లు గెలవడంలో బండి సంజయ్ చేసిన కృషి అనన్య సామాన్య మన్నారు. ప్రజల కోసం నిత్యం తపించే బండి సంజయ్ ని ఎంపిగా గెలిపించాలని మున్నూరు కాపు సభ్యులతో పాటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరారు. బండి సంజయ్ ను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



## త్రైమాసిక కోఆపరేటివ్ డైజెస్ట్ జర్నల్ ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి

**- వివరాలు వెల్లడించిన తెలుగు రాష్ట్రల సమన్వయ కర్త డాక్టర్ ఎస్.ఏల్. ఏన్.టి. శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ జర్నల్ ని నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్ ట్రైనింగ్, కోపరేటివ్ డెవలప్మెంట్ బోర్డ్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా రూపొందించడం జరిగినదని డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించి నారు.ఈ సందర్భంగా మోహన్ కుమార్ మిశ్రా,ఎన్సిసిటీ సెక్రటరీ ఐసిఎంఏ ప్రతినిధి మాట్లాడుతూ సహకార రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక విధానాలకు అనుగుణంగా పని చేయడం,మద్దతు ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా సహకారంగానికి సంబంధించిన నాణ్య మైన ప్రచురణలు, సామర్థ్యం పెంపుదలపై వివిధ ప్రోగ్రాములు, క్రియాశీలక పరిశోధనలు, కన్సల్టెన్సీ వంటి అంశాలకు, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సూచనలు మేరకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కేంద్ర కార్యదర్శి కి వివరించడం జరిగిందన్నారు.శ్రీ మోహన్ కుమార్ మిశ్రా, సెక్రటరీ ఎన్సిసిటీ ని, ఐ సి ఎం ఎ ఐ ప్రతినిధులను కేంద్ర కార్యదర్శి అభిన ందించారు.



## జిల్లా మహిళా జైలును సందర్శించిన బాలల సంక్షేమ సమితి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మహిళా జైలులో ఉన్నటువంటి మహిళలకు సంబంధించిన పిల్లల రక్షణ, సంరక్షణ, విద్యా మొదలగు విషయాల గురించి కరీంనగర్ బాలల సంక్షేమ సమితి (CWC),జైలు అధికారులతో కలిసి మహిళా జైలును సందర్శించడం జరిగినది .ఈ సందర్భంగా జైలులో ఉన్నటువంటి మహిళలతో మాట్లాడడం జరిగింది వాళ్లకు సంబంధించిన పిల్లలు ఉన్నట్లయితే వారికి విద్య, ఆశ్రమం ఉపకార వేతనం అందించుటకు కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి (CWC)చైర్పర్సన్ ధనలక్ష్మి,జైలు అధికారులు రమేష్, సంగీత ,బాలల సంక్షేమ సమితి (CWC) సభ్యులు రేండ్ల కళింగ శేఖర్ ,విజయ్, రాధా ,అర్చన రెడ్డి, జైలు అధికారులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ఆదరిస్తున్న జనాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని జనాలు ఆదరిస్తున్నారు. గురువారం 12 వ రోజు కార్యక్రమంలో భాగంగా మా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద "త్రాగునీరు సరఫరా, రాగుల జావను" ఉచితంగా మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు నిమ్మల మొండయ్య, రాజ కొమురమ్మ ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుమారుడు, కోడలు నిమ్మల సమ్మయ్య ముదిరాజ్, మణెమ్మ,(మల్లారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు) మనుమడు, మనుమరాలు నిమ్మల కుమార్, స్వర్ణలత, మనుమరాళ్లు నిమ్మల కార్తీక, నిమ్మల వర్షిత లు అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నాయని, వారి సేవలు సమాజానికి ఎంతో అవసరమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ( కవి,గాయకులు) ముద్దసాని శ్రీనివాస్, గోనెల పెద్దులు, నిమ్మల సంపత్, పూదరి రమేష్, దూలం సురేష్, గంధం సుమన్, పూదరి అనిల్, రాయణవేణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలి

**- ముజాహిద్ హుస్సేన్**

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ముజ ాహిద్ హుస్సేన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఓటు వేయ డం మనందరి కర్తవ్యం అని, రాజ్యాంగం కల్పించిన హక్కును వదులుకో రాదని అన్నారు. ఓటు రహస్యమని, నచ్చిన పార్టీకి వేసుకోవచ్చని, కానీ ఓటు హక్కును మాత్రం తప్పనిసరిగా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని నగదు స్వాధీనం

**- కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె సరిలాల్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 4,00,000 /- నాలుగు లక్షల రూపాయల నగదు పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లోని రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన వాహన తనీఖీల్లో అశోక్ నగర్ కు చెందిన నార్ల నరేష్ కుమార్ వద్ద 1,60,000 /- రూపాయలను, కమాన్ రోడ్ కి చెందిన విజయ రాఘవన్ విబిన్ వద్ద 2,60,000 /- రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె సరిలాల్ తెలిపారు.

## కళాజాత బృందాల ద్వారా ఓటరు అవగాహన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ఎన్నికల అధికారి, తెలంగాణ హైదరాబాదు, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం కళాజాత బృందం ద్వారా పోలింగ్ తేది (13.05.2024) పై ఓటరు అవగాహన కార్యక్రమమును కరీంనగర్ ప్రయాణ ప్రాంగణంలో నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ప్రయాణ ప్రాంగణంలో ఉన్న అందరు ప్రయణిలను ఉద్దేశించి పోలింగ్ తేది గురించి పాటల ద్వారా మరియు మాటల ద్వారా అందురు తప్పనిసరిగా పోలింగ్ తేది:13.05. 2024 రోజున తప్పకుండా ఓటు వేయగలరని చెప్పడం జరిగినది. పోలి ంగ్ తేదిని తెలుపు స్వీప్ అవగాహన బ్యానర్లు ప్రదర్శించడం జరిగినది. కరీం నగర్ మునిసిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల రోజు సెలవు దినం కాదని, అందరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల తేది రోజున పండగ వాతావరణం ఉండేలా ప్రయాణికులకు అవగాన కల్పించడం జరిగినది. ఎన్నికల్లో అక్రమాలకు అరికట్టడానికి తమ వంతు పాత్రగా పౌరులు cVIGIL app, 1950 Toll Free నంబరు ను ఉపయో గించాలని కోరారు. ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు విధిగా ఎన్నికల తేది రోజున ఓటు వేయాలని చూచించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, ఎన్. రామాచారి, PD MEPMA బి.రవిందర్, టి.ఎస్.ఆర్.టి.సి సిబ్బంది, సాంస్కృ తిక సారధి కళాబృందం తరపున మురళి, మిగతా కళాకారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## కరీంనగర్ వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో నగదు స్వాధీనం

**- కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని (8,56,300 /-) ఎనిమిది లక్షల యాభైఆరు వేల మూడు వందల రూపాయల నగదు రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని గల కాపువాడ చౌరస్తా వద్ద నిర్వహించిన తనిఖీల్లో కరీంనగర్ బహదూర్ ఖాన్ పేటకు చెందిన టి సంజీవ్ వద్ద నుండి 3,76,300 /- స్వాధీన పరుచుకున్నారు. కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని నాఖా చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ కిసాన్ నగర్ కు చెందిన జె రమేష్ వద్ద 2,05,000 /-రూపాయలు, కరీంనగర్ లోని కోర్ట్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనీఖీల్లో విద్యానగర్ కు చెందిన పొలోజు నందం వద్ద 1,75,000 /- రూపాయలను,వావిలాలపల్లికి చెందిన జె శ్రీనివాస్ వద్ద 1,00,000 /- రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## వాహన తనిఖీల్లో రాత్రి సమయంలో సరైన ఆధారాలు లేని వెండి బహుమతులు, నగదు స్వాధీనం

**- కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్ర మ డబ్బు, మద్యం సరఫరా అరిక ట్టేందుకు కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్టు చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీం నగర్ గంగాధర మండలం ఘర్షకుర్తి గ్రామానికి చెందిన కట్ట శ్రీనివాస చారి నుండి సరైన ఆధారాలులేని (4,36,300 /-) నాలుగు లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల రూపాయలను 2. గుంటూరు జిల్లా తెనాలి మండలం, నెలపాడు గ్రామానికి చెందిన నల్లబోతుల గొప్ప రాజు, 4కేజీ సిల్వర్ దాదాపు 3,00, 000 లక్షల రూపాయల విలువ చేసే బహుమతులను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన డబ్బును తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

www.suryaa.com

# అర్హత గల ప్రతి ఓటరును పోలింగ్ కేంద్రానికి తీసుకురావాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా




**సూర్య జగిత్యాల**

మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అర్హతగల ప్రతి ఓటరును పోలింగ్ కేంద్రం దిశగా తీసుకువెళ్లి, ఓటు హక్కు వినియోగించుకునేలా చూసే బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల వివరాలు వెల్లడించడంతో పాటుగా, జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికిగాను చేపట్టిన ఒక వినూత్నంగా ' ఓట్ల పర్వం–ఓటే సర్వం' అనే నినాదంతో కూడిన కార్యక్రమంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ...ఈ లోక్‌సభ ఎన్నికల్లో గతంలోకన్నా ఎక్కువ ఓటింగ్ శాతం పెంచడానికే ఈ కార్యక్రమం ఆవిష్కరించడం జరిగిందన్నారు.జిల్లా లోని మూడు నియోజకవర్గాలలో ఎక్కువగా ఓటింగ్ శాతం నమోదైన చోట సంబంధిత వ్యక్తులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.అలాగే, జగిత్యాల జిల్లా లోని మూడు నియోజకవర్గాలు ఉండగా, 7,12,710 మంది ఓటర్లున్నారని వివరించారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్లలో 4,81,924మంది ఓటర్లుండగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లో 3,70,460 మంది ఓటర్లున్నారని వివరించారు. ఇంకా జిల్లా లోని 782 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, సుమారు 990 సిసి కెమెరాలు ఏర్పాటు గావిస్తున్నామని వివరించారు. అంతేగాకుండా, జిల్లాలో 36 థిమాటిక్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



## కుట్టు మిషన్ అందజేసిన కౌన్సిలర్ ఆడెపు కమల

**సూర్య -కోరుట్ల**

పట్టణానికి చెందిన15వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు కుమార్తె ఆడెపు రష్మిత పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల కోటినవదుర్గ మహిళా లయన్స్ క్లబ్, జామతి ఇస్లాం హింద్ మహిళా విభాగం ద్వారా ఉచిత కుట్టు మిషన్ ను హాజీపూరలోని కుట్టు మిషన్ కేంద్రానికి వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు ఉచితంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మహిళా లయన్స్ సభ్యులు కుందారపు ప్రేమ లత, కొండ బత్తిని రాధిక, షాహిన్, ఇలియాజ్ ఖాన్, నజ్జు, హాసన్, కమర్, కుద్దుస్, లు పాల్గొన్నారు.



## వడ్లు తూకం వేస్తలేరు

### - ఎక్కడి ధాన్యం అక్కడే

**సూర్య మల్లాపూర్**

దళారులను కాదని ఐకెపి సెంటర్ కి ధాన్యం తీసుకస్తే మ్యాచర్ వచ్చిన కూడా తూకం వేస్తలెరని మండలంలోని వాల్గొండా గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం త్వరితగతిన తూకం వేసి మిల్లులకు తరలించాలని సకాలంలో కాంటా నిర్వహించమంటూ క్లస్టర్ సీసి సూచించినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వివొఎ ఆలస్యంగా కాంటా నిర్వహించారు. 1200వందల బస్తాలు నింపి లారీలు వస్తలేదని మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని కూడా తూకం వేయకుండా నిలిపివేశారు. దింతో ఎక్కడి దాన్యం అక్కడే కుప్పలుగా వున్నాయి. తూకం లో తమ ధాన్యం బరువు తగ్గుతుందని అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు మండిపడుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వివొఎ పై చర్యలు తీసుకుని త్వరితగతిన తూకం వేయించాలని నష్టం వాటిల్లికముందే సంబంధిత అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.



## కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ పట్టణ ఉపధ్యక్షుడు.

**సూర్య మెట్‌పల్లి:-**

బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు బత్తుల భరత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా నర్సింగరావు భరత్ తో పాటు తన అనుచరులకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కోమిరెడ్డి విజయ్ ,ఆకుల లింగారెడ్డి ,ఎండి రైస్ ,జెట్టి లక్ష్మణ్ ,కోట దుర్గ రాజు ,అమ్ముల రాహుల్ ,షేక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**సూర్య మల్లాపూర్**

మండలంలోని వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపిడివొ జగదీష్ గురువారం పరిశీలించారు. ప్రజలకు, అధికారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పోలింగ్ కేంద్రాల్లో టెంట్, విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, ప్రహరీలు, మరుగుదొడ్లు, తదితర వసతుల విషయమై పోలింగ్ కేంద్రాల వారిగా పర్యవేక్షించి తగు సూచనలు చేసారు. ఇక్కడ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వున్నారు.





## కుట్టు మిషన్ పంపిణి

**సూర్య, కోరుట్ల టౌన్**

కోరుట్ల కోటినవదుర్గ మహిళా లయన్స్ క్లబ్, జామతి ఇస్లాం హింద్ మహిళా విభాగం ద్వారా కౌన్సిలర్ ఆడెపు కమలమధు కుమార్తె ఆడెపు రష్మిత పుట్టినరోజు సందర్బంగా ఉచిత కుట్టు మిషన్ ను హాజీపూరలోని కుట్టు మిషన్ కేంద్రానికి బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా లయన్స్ సభ్యులు కుందారపు ప్రేమ లత, కొండ బత్తిని రాధిక, షాహిన్, ఇలియాజ్ ఖాన్, నజ్జు, హాసన్, కమర్, కుద్దుస్, వార్డ్ ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ను వీడుతున్న నాయకులు

### - పార్టీని వీడిన కౌశిక్ రెడ్డి మరో అనుచరుడు

**సూర్య, వీణవంక**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతున్నట్టు కనిపిస్తుంది. రోజు రోజుకు కాంగ్రెస్ లోకి వలసలు పెరిగిపోతున్నాయి. వీణవంక మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచరుడు సిద్దపల్లి మహిపాల్ రెడ్డి గురువారం బిఆర్ఎస్ ను వీడి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి మొదటి నుండి ప్రాణ స్నేహితులుగా ఉంటూ వచ్చామని కానీ మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని, అందుకే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, విలేజ్ ప్రెసిడెంట్ అల్లం రవి, శ్రీ రామోజీ వీరానంద చారి, కాంగ్రెస్ పార్టీలో పవన్ కుమార్, భాస్కర్, కల్లపల్లి శ్రీను, మొండయ్య, రాజేందర్, బోయిని సమ్మయ్య, కల్లేపల్లి సది, అరుణ్, గాజుల కుమార్, మధునయ్య, పెన్ రెడ్డి రామిరెడ్డి లు చేరారు.





## త్రాగు నీటి సమస్య తీర్చాలని కమిసినర్ కి వినతి

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని నాలుగవ వార్డులో త్రాగునీటి సమస్య తీర్చాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు స్థానిక కౌన్సిలర్ తురగా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగవ వార్డులో త్రాగునీటి సమస్య అధికంగా ఉండడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,త్రాగునీటి సమస్యలు తీర్చేందుకు కాలనీవాసులకు మంచినీటి ట్యాంకర్ ద్వారా త్రాగు నీరు సదుపాయం కల్పించాలని కమిషనర్ ను కోరినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపుకు సరిపడా వాహనాలను సిద్ధం చేయాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**- రైస్ మిల్లుల వద్ద జాప్యం లేకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి**
**- సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం యాసంగి సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను ఏర్పాటు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1,63,069 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, వీటిలో 1,61,539 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల ధాన్యం, రవాణా కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు , తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు 11న ఎన్నికల ప్రచార ఖర్చు వివరాలతో హాజరు కావాలి

**- ఎన్నికల ఖర్చుల నమోదు నోడల్ అధికారి శ్రీ మాల**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఎన్నికల ప్రచార వివరాలు, రిజిస్టర్ తో మే-11న హాజరు కావాలని ఎన్నికల ఖర్చుల నమోదు నోడల్ అధికారి శ్రీమాల గురువారం తెలిపారు. పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం కోసం చేసిన అన్ని ఖర్చుల వివరాలను ఎన్నికల వ్యయ రిజిస్టర్ లో నమోదు చేసుకుని స్వయంగా గాని లేదా ఎన్నికల ఏజెంట్ ద్వారా గాని మే 11న ఉదయం 10 గంటల వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం రూమ్ నెంబర్ 207 నందు సమర్పించాలని లేనిచో ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఓటర్ల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పార్లమెంటు ఎన్నికలవేళ ఓటు వేసేందుకు పట్టణాలు, నగరాల నుండి సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుంది. 13న పోలింగ్ ఉండగా 11వ తేదీ రెండవ శనివారము, 12వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం నుండే ప్రయాణికుల రద్దీ పెరగనుంది. ఇప్పటికే ప్రయాణికులు ఆయా సర్వీసులలో అడ్వాన్స్ బుకింగ్ లు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుండి గోదావరిఖనికి శనివారం నుండి ప్రత్యేకంగా 14 సర్వీసులను నడుపుతున్నట్లు గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం అయిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునేందుకు ఆర్టీసీ కల్పిస్తున్న సదుపాయాలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికుల సేవ కోసం ఆర్టీసీ అధిక ప్రాధాన్యం ఇస్తుందని డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు.

## పోలింగ్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



క ౕ వ ా న ు ప ం్ గ్రామంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో గల పోలింగ్ స్టేషన్ ను మరియు గ్రామం లోని శానిటేషన్ పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి అటుకాపురం శంకర్, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## అకాల వర్షం...అపార నష్టం

**-రైతన్నల ముంచిన అకాల వర్షం**
**-ఆందోళనలో రైతాంగం**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రైతులను అకాల వర్షాలు వణికి స్తున్నాయి. ఆరు గాలం పండించిన పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతులు వాటిని కాపాడుకోవడానికి అష్ట, కష్టాలు పడుతున్నారు. గురువారం రామగిరి మండలం లో అకాల వర్షం పడింది. రబీ పంటగా చేతికి అందగా దానిని అమ్మే అందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోశారు. ఇక వర్షం పడడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. గాలి దుమారం తో రైతులు గజగజ వణుకుతున్నారు. వరి ధాన్యం కుప్పలను కాపాడుకోవడానికి నానా తిప్పలు పడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కుప్పల వద్ద కాపలా కాస్తున్నారు. ఎండ రాగానే ఆరబోయడం, వర్షం పడగానే టార్పాలిన్ కవర్లు కప్పడం చేస్తున్నారు.ఆకాశం వైపు చూస్తూ వర్షం పడవద్దని రైతులు మొక్కుతున్నారు. అయినప్పటికీ వరుణ దేవుడు రైతులను కనికరించడం లేదు. వర్షం పడుతుంది. దీంతో వరి ధాన్యం తడిసి ముద్దయింది. వర్షంతో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

## రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**

**సూర్య మంథని**



రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మంథని మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లాపౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, మంథనిలో రేషన్ షాప్ నంబర్ 21డిని తనిఖీ చేసినప్పుడు 82.47 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని, సదరు డీలర్ ఈ రేషన్ బియ్యాన్ని నల్ల బజారుకు పంపే ఉద్దేశంతో పక్కనే ఉన్న గదిలో దాచిపెట్టగా తనిఖీలలో ఈ విషయం బయటపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం సదరు రేషన్ డీలర్ పై కేసు రిజిస్టర్ చేయబడిందని, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని డిసిఎస్ఓ హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## భూసార పరీక్ష ప్రతి రైతుకు రక్ష

**-కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రతి రైతు తమ నేల యొ క్క భూసారాన్ని తెలుసు కుని దానికి అనుగుణం గా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసా రాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి అన్నారు. పెద్దపల్లి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చుని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కృషి విజ్ఞాన కేంద్రం-రామగిరిఖిల్లా కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 8001804016 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే. వి.కే సిబ్బంది రుద్రా వినాయక్ (ల్యాబ్ టెక్నీషన్), శ్వేత (బ్రాహ్మణపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి) మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంట పొలాలు పరిశీలన....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి నష్టపోయిన పంట పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి కల్పన గురువారం పరిశీలించారు. వడగండ్ల వానకు గ్రామానికి చెందిన చాట్ల రాజమల్లు , మరి కొందరు రైతుల వరి పొలం నెలకొరగడటం తో పాటు వరి గింజలు రాలాయి. ఆమె వెంట మెట్టు సమ్మయ్య, లెనిన్, శిలారపు కొమురయ్య, రాకేష్ తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి యువరైతు మృతి

**సూర్య జూలపల్లి**



ప్రమాదవశాత్తు అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తాపడి ఓ యువరైతు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామం ఊర చెరువు సమీపంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాచాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు పుట్ట ప్రశాంత్(32 ) వ్యవసాయం చేసుకుంటూ ట్రాక్టర్ నడుపు జీవనం సాగిస్తున్నారు. ఉదయం గ్రామ శివారులోని ఊర చెరువు ప్రాంతం నుండి వడ్లు తీసుకురావడానికి బాడుగ వెళ్తుండగా దారిలోని కల్వర్టు మీద నుండి అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడటంతో పుట్ట ప్రశాంత్ ట్రాక్టర్ ఇంజన్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రశాంత్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు తరలించి మృతుడి భార్య శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఎన్ శ్రీధర్ తెలిపారు.

# ముస్లిం అభ్యున్నతికి పాటుపడే పార్టీ బీజేపీ మాత్రమే

- కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు మైనారిటీలు ఓటు బ్యాంకు మాత్రమే
- బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా వెల్లడి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ దేశంలో ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా ముస్లింల అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా అన్నారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, రాష్ట్ర ,జిల్లా మైనార్టీ మోర్చా నాయకులతో కలిసి అఫ్సర్ పాషా మాట్లాడుతూ.. "ఎలక్షన్ వచ్చినప్పుడే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలకు మైనార్టీలు గుర్తొస్తారు. కొందరు మైనారిటీ నాయకులు, అమ్ముడు పోయే సంఘాల నేతలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటేయాలని చెబుతున్నారు. ప్రజాస్వామ్యం హరించే హక్కు ఎవరికీ లేదు. ఎస్సీ ల కంటే మైనార్టీలు చాలా వెనకబడి ఉన్నారు. నయీ రోషిణి, నయి మంజీల్ , ఉస్తాద్, హున్నార్ హాట్ కి చెందిన చేతివృత్తుల కోసం ఎగ్జిబిషన్ స్టాల్స్ కేంద్రం అనేక చోట్ల ఏర్పాటు చేస్తోంది. ఓటు బ్యాంకుతో సంబంధం లేకుండా బీజేపీ మాత్రమే ముస్లింల అభ్యున్నతి కోసం కృషి చేసే పార్టీ." అని తెలిపారు. ముస్లింల నైపుణ్యం కోసం స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ తో ఉపాధి కల్పించే విధంగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్రం నుంచి వచ్చే 82 స్కీమ్ లను ముస్లింలకు అందకుండా ఇక్కడి కొన్ని ముస్లిం సంఘాల నేతలు అడ్డుపడుతున్నారన్నారు. యూపీ లో గుండా రాజ్యం పోయి యోగి రాజ్యం వచ్చిందన్నారు.. యూనిఫాం సివిల్ కోడ్ ను రాజకీయ స్వార్థం కోసం ఇతర పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ముస్లిం మహిళల శ్రేయస్సు కోసం ట్రిపుల్ తలాఖ్ తీసుకొచ్చిన మహనీయుడు ప్రధాని మోదీ అని, ప్రపంచ వ్యాప్తంగా భారత్ లో మాత్రమే ట్రిపుల్ తలాఖ్



చట్టం ఉందని అన్నారు. కాశ్మీర్ ఈరోజు ప్రశాంతంగా ఉండటానికి కారణం మోదీయేనన్నారు. కాశ్మీర్ స్వయం సమృద్ధిగా ఉండటానికి ఆర్టికల్ 370 ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కేంద్రం నిధులతోనే కరీంనగర్ పట్టణంలోని ముస్లిం బస్తీలు అభివృద్ధి చెందాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముస్లిం భూమిని కబ్జా చేయడంతోపాటు రేకుర్తి లో ఇళ్లను పడగొట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కమ్యూనల్. సామాజికంగా వెనుకబడిన ముస్లిం ల కోసం పస్మంద స్కీమ్ ను మోదీ తీసుకొచ్చారని, యూపీలో అత్యధికాం మైనారిటీలున్న రాంపూర్ లో బీజేపీ గెలవడానికి కారణం ఈ స్కీమ్ మాత్రమేనన్నారు. మత చాందస వాదుల ట్రాప్ లో పడి ముస్లింలు మోసపోవద్దని కోరారు.

# రిజర్వేషన్ల రద్దు ప్రచారం ఓ కుట్ర

- ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓట్లను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా
- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేయబోతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ ఓట్లను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ నేతలు ఆడుతున్న డ్రామాలో భాగమేనన్నారు. గురువారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో స్థానిక బీజేపీ నేతలతో కలిసి ఎస్.కుమార్ మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రిజర్వేషన్ల రద్దు పేరుతో కాంగ్రెస్ నేతలు ఒకటే పాట పాడుతూ ఎస్సీలను బీజేపీ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని, ఆరోపణలను ప్రజలు నమ్మడం లేదు. ఎస్సీ, ఎస్టి, బీసీలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రజాస్వామ్య దేశంలోని అనేక విషయాలను జోడించి ప్రపంచంలోనే ఆదర్శమైన రాజ్యాంగాన్ని రాశారు. దళితుడైన బాబా సాహెబ్ అంబేద్కర్ ను అడుగడున కాంగ్రెస్ పార్టీ అవమా నించింది. రాజ్యాంగం అమలు కోసం డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ తో కలిసి అంబేద్కర్ పోరా డారు. దేశానికి మేమే ఓనర్లం, యాజమానుల మని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. రెండు సార్లు బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఓడించిన పార్టీ కాంగ్రెస్. ఎస్సీ, ఎస్టీల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తాననడం హాస్యాస్పదంగా ఉంది. ఎస్సీ, ఎస్టీ, బిసిలను ఓట్ల పరంగానే కాంగ్రెస్ పార్టీ చూస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బిసిలను బీజేపీ నుంచి దూరం చేయడానికి కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దును ప్రచారం చేస్తోందనీ అన్నారు. రిజర్వేషన్లు రద్దు ప్రచారంలోకి ఆర్ఎస్ఎస్ ను లాగడం పై స్పందిస్తూ.. " ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ మాట్లాడిన వీడియో బైట్ ప్లే చేసి క్లారిటిగా చూపించడం



జరిగింది." రాజ్యాంగ ఫలాలు పొందిన వారు..ఇక రిజర్వేషన్లు చాలు అనే వరకు కొనసాగుతాయి అని మోహన్ భగవత్ క్లారిటీగా చెప్పారు. మోదీ ప్రధాని అయ్యాకా రాజ్యాంగ దినోత్సవం అధికారంగా జరుపుతున్నాం. అంబేద్కర్ లేకుంటే తాను లేనని చెప్పిన వ్యక్తి మోదీ. ఎస్సీ, ఎస్టి యువత కోసం స్టాండప్ కింద లోన్ సౌకర్యం కల్పించిన ఘనత మోదీకి చెందుతుంది. కాంగ్రెస్ చిల్లర చేష్టలు ప్రజలు గమనిస్తున్నారు. ఏబీసీడీ వర్గీకరణ కోసం బీజేపీ కట్టుబడి ఉంది. బీజేపీ పార్లమెంటు అభ్యర్ధులను గెలిపించాలని తెలంగాణ ప్రజల్ని కోరుతున్నానని అన్నారు.

## అక్రమ కట్టడాలపై త్వరలో కఠినచర్యలు తీసుకుంటాం

**సూర్య ముస్తాబాద్**



మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే దుబ్బాక రోడ్డులో ఓఅక్రమ కట్టడంపై డీపిఓ సీరియస్ అయ్యాడు. గురువారం సూర్య పత్రికలో ప్రచురితం అయిన అక్రమ కట్టడం కథనానికి డీపిఓ వీర బుచ్చయ్య స్పందించాడు. అక్రమ కట్టడం పై డీపిఓని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మండల కేంద్రంలో అక్రమ కట్టడాలపై దృష్టి సారించి అక్రమ కట్టడాలకు పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

సూర్య ఎఫెక్ట్

## ప్రయోజనాలు కాపాడే వారిని ఎన్నుకోవాలి

- ముదిరాజ్ మహాసభ

**సూర్య, హుజురాబాద్:**

సమాజంలోని ప్రజల ప్రయోజనాలను కాపాడే వారిని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి పల్లెలో ప్రతి కులస్తునికి ఉపయోగపడే పనులు చేసిన వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని ఎన్నికల్లో గెలిపించడం ద్వారా మన ప్రయోజనాలు బాగుపడతాయని అన్నారు. సబ్బండ వర్గాల ప్రయోజనాలను కాపాడే గులాబీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రయోజనాలు అందరికీ పొందవచ్చని అన్నారు. ఎన్నో ఆశలు పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అయిదు నెలల్లోనే ప్రజలకు అసంతృప్తిని మిగిల్చిందని అన్నారు. నిజమైన ప్రయోజనాలు కాపాడే వ్యక్తి కేసిఆర్ అని, ప్రజలు గుర్తించారని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.

## మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా పొందే లబ్ధిపై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కమాన్పూర్ మండలంలోని జూలపల్లి, కమాన్పూర్ మరియు నందులపల్లి గ్రామ పంచాయతీలలో ఐకెపిలో పని చేస్తున్న మహిళలకు, జూలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ మహిళా కూలీలకు, నందులపల్లీ గ్రామంలోని మహిళలకు స్వయం ఉపాధి పథకం ద్వారా పొందే లబ్ధి గురించి అవగాహన కల్పించడం జరిగింది. సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళ హక్కులు , చట్టాలు పై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారత కేంద్ర దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం వివరిస్తూ బాల్యవివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, పిసిపిఎన్ డిటి, గృహహింస చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపుల చట్టం, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, మరియు మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కూలీలతో ఉపాధి హామీ మరియు ఐకెపి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ఆర్.వెంకట రమణ, మారుతి, సీనియర్ మేట్ లక్ష్మణ్ మరియు ఉపాధి హామీ కూలీలు, గ్రామంలోని మహిళలు, వ్యవసాయ కూలీలు, ఐకెపి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో విశ్వాసం కల్పించేందుకే కవాతు ర్యాలీ

**సూర్య - సుల్తానాబాద్**



ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో విశ్వాసం కల్పించడమే పోలీస్ ల భాధ్యత అని ఎసిపి గజ్జి కృష్ణ అన్నారు. గురువారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ప్రత్యేక పోలీస్ బలగాలతో పురవీదుల గుండా పోలీస్ కవాతు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీసు శాఖ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తుందని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతోపాటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసు శాఖ లక్ష్యంగా ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారాయుడు, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్, పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి, జూలపల్లి శ్రీధర్, పారా మిలిటరీ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులుగా మోర బద్రేశం

**సూర్య, చొప్పదండి**



కాంగ్రెస్ సేవాదళ్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులుగా రామడుగు మండలం గోపాల్రావుపేట గ్రామానికి చెందిన మోర భద్రేశం నియామకం అయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధు బాబు బద్రేశం నియామక పత్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా బద్రేశం మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలువురిపై కేసు నమోదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణం లో ని ఓ భవనంలో ఇచ్చిన రాజకీయ విందు పై పలువురుపై గురువారం కేసు నమోదు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బోల్ల%శీ% రమేష్ తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెలు శ్రీనివాస్ యాదవ్, వర్ధినేని రవీందర్రావు లతోపాటు పలువురుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# పెద్దపల్లిలో ఎదురీదుతున్న బీఆర్ఎస్ పార్టీ

**- సంస్థాగతంగా పట్టు కోల్పోతున్న పార్టీ - పార్టీని కలవర పెడుతున్న వలసలు**

**- పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీలలో కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు**

**- సింగరేణిలో ఉనికిలో లేని బీఆర్ఎస్ కార్మిక సంఘం - బీఆర్ఎస్ గెలుపు ప్రశ్నార్థకం**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎదురీదుతుంది. గతంలో 10 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్న పార్టీ వరుసగా రెండుసార్లు ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకున్న పార్టీ ఇప్పుడు గెలుపు ప్రశ్నార్థకంగా మారింది. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో ఒక అసెంబ్లీ సెగ్మెంట్ కూడా టిఆర్ఎస్ ఎమ్మెల్యే లేకపోవడం చూస్తుంటే ఆ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలుపు కష్టమే అనిపిస్తుంది. పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కొప్పుల ఈశ్వర్ వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చెందారు. సౌమ్యుడిగా పేరు ఉన్న కొప్పుల ఈశ్వర్ కు పార్లమెంట్ టికెట్ కేటాయించినప్పటికీ పార్లమెంట్ పరిధిలో బిఆర్ఎస్ కు ఉన్న వ్యతిరేకత చూస్తే కొప్పుల గెలుపు అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. సింగరేణి కార్మికుల ఓట్లు పార్లమెంటు ఎన్నికల్ల కీలకం కానున్న నేపథ్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లడం కోల్ బెల్ట్ ప్రాంతంలో టీబీజీకేఎస్ మనుగడ కోల్పోవడంతో పాటు... గతంలో ఇక్కడి నుండి గెలిచిన సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత బిజెపి పార్టీలో చేరడం, పార్టీ ద్వితీయశ్రేణి నేతలంతా ఇతర పార్టీలోకి వలసలు వెళ్లడంతో పార్లమెంటు పరిధిలో గులాబీ జెండా ఎగరడం కష్టంగా కనిపిస్తుంది. బిజెపి మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందింది అంటూ ప్రచారం చేస్తూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఓటర్లు కారు పార్టీని వ్యతిరేకిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. 10 సంవత్సరాలు కుటుంబ పాలన సాగించిన బిఆర్ఎస్ ను ఓడించా లంటూ రెండు జాతీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి.





# కూలిన కల్వర్టు.. కష్టాల్లో కాలనీవాసులు

**- రాత్రి అయితే ఐదో వార్డు అంధకారం - అధికారులు స్పందించాలని వినతి**

**సూర్య,రాయికల్**

రాయికల్ మున్సిపల్ పట్టణంలోని 5వ వార్డులో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఓ పక్క కూలిన కల్వర్టు,మరోపక్క విద్యుత్ దీపాలు లేక రాత్రయితే అంధకారంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పట్టణం లోని యాదవ సంఘం భవనం దగ్గర గత నాలుగు నెలల కిందట ప్రధాన రహదారి మధ్యలో నిర్మించిన మురికి కాలువపై కల్వర్టు కూలిపోయింది. అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల రాకపోకలు కాలనీ నుండి అధికంగా జరగడంతో నాణ్యత లోపంతో నిర్మించిన కల్వర్టు కూలిపోయి నెలలు గడుస్తున్న పాలకులు గాని అధికారులు గానీ పట్టించుకోవ డంలేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. అలాగే విద్యుత్ దీపాలు లేక చాలా రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకోవడంలేదని, రాత్రి అయితే కాలనీ మొత్తం అంధకారంలో కనబడుతుందని, దీంతో పిల్లలు ప్రజలు బయటకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలిన కల్వర్టు వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రాత్రి వేళలో మురికి కాలువలో పడి ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారని కాలనీవాసులు వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కూలిన కల్వర్టు పునర్నిర్మించాలని, కాలనీలో విద్యుత్ దీపాలు వెంటనే అమర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇట్టి విషయమై రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ను వివరణ కోరగా సమస్య తమ దృష్టికి రాలేదని, రెండు రోజుల్లోగా వీధి దీపాలు వెలిగేలా చూస్తామని, అలాగే ఎలక్షన్ కోడ్ ఉన్న



నేపథ్యంలో కల్వర్టు నిర్మాణ పనులు కాస్త ఆలస్యం గా జరుగుతాయని తెలిపారు.

# అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

**- పకడ్బందీగా ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ చేయాలి - అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ సెక్టార్ ఆఫీసర్లు, ఈవీఎంలు డిస్ట్రిబ్యూషన్ చేసే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు పోలింగ్ రోజున అన్ని ఏర్పాట్లు సరిగా ఉండేలా చూసుకోవాలని



పేర్కొన్నారు. మే 13వ తేదీన ఆరు గంటలకే సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఏమైనా ఈవీఎంలు సక్రమంగా పనిచేయకపోతే వెంటనే మార్చాలని తెలిపారు. చెక్ లిస్ట్ ప్రకారం సిబ్బంది ఈవీఎంలు, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని సూచించారు. అన్ని సక్రమంగా అందించాలని, పోలింగ్ సజావుగా సాగేలా అందరూ సహకరించాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్, తగిన మెటీరియల్ అంతా సక్రమంగా అందజేయాలని చెప్పారు. ఎండల నేపథ్యంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, రామడుగు తహసీల్దార్లు నరేందర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# 100 % పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి కావాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ పరిశీలన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఏ ఒక్క ఉద్యోగి మిస్ కాకుండా చూడాలని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్లోని సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంతమంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకు న్నారు.. ఎంత మంది ఓటు వేయలేదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండు రోజులు గడువు పెంచిందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ శుక్రవారం వరకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఓటు వేయకుండా మిగిలిపోయిన ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకో వాల్సిన బాధ్యత ఉందని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న కరీంనగర్ జిల్లాకు చెందిన 5434 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు మొత్తం 6843 మంది ఉద్యోగులు ఉండగా, 5434 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఇంకా 1409 మంది ఓటు హక్కును వినియోగించుకో లేదని, వారందరినీ మోటివేట్ చేసి సెంటర్ కు రప్పించి ఓటు వేసేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. 100% ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది ఓటింగ్ సందర్భంగా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అధికారులు ప్రత్యేక దృష్టి శుక్రవారం సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ నవీన్ కుమార్, పాల్గొన్నారు.

# రాజన్నాలయంలో ఘనంగా శంకర జయంతి ఉత్సవాలు షురూ

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,తెలంగాణలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఘనంగా శంకర జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం నుండి ఐదు రోజులపాటు జరగనున్న ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,పరివార దేవతార్చనలను ఆలయ అర్చకులు వేద మంత్రాలతో నిర్వహిస్తారు. శ్రీ స్వామివారి అద్దాల మండపంలో భగవత్ శంకరాచార్యుల చిత్రపటానికి ఉపనిషత్ ద్వారాభిషేకం, పూజలు చేస్తారు. అలాగే సాయంత్రం కళ్యాణ మండపంలో భగవత్ శంకరాచార్యుల పారాయణాలు,ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం వైశాఖమాసంలో ఐదు రోజులపాటు శంకర జయంతి ఉత్సవాలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

